## 12

# దీనిని చేయుడి మరియు మీరెప్పుడును తొట్రిల్లరు (2 పేతురు 1:3-21)

నేడు మనము ఎక్కడ చూచిన, మన చుట్టూ అనేక సందేశాలు చుట్టుముట్టి మనకు తెల్లని పండ్లు, పెద్ద కార్లు, మంచి వస్త్రాలు, ఆకర్షణీయ వస్తువులు కావాలని మనలను ప్రేరేపించుచున్నట్టు కనిపిస్తాయి. వినియోగదారుల జీవితాలలో అవసరాలను ముమ్మారంగా చేయగలిగితేనే తమ ఉత్పత్తులను అమ్మగలమని ప్రకటనదారులకు తెలుసు.

అదే విధముగా, అబద్ధ బోధకులు మొట్టమొదట క్రైస్తవులను వారికి ఆత్మీయ దీవెనల కొరత ఉందని ఒప్పుకొనునట్లు ప్రభావితం చేస్తారు. పేతురు ఈ రెండవ పత్రిక వ్రాస్తున్నప్పుడు చాలా మంది బోధకులు వారికి దేవుని క్రొత్త బయలుపాటు ఉందని వాదించేవారు.

### దైవ స్వభావమునందు పాలివారగుట (1:3-7)

"మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానము మూలముగా ఆయన దైవశక్తి జీవమునకును భక్తికిని కావాలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున" (1:3) తమకు కావలసినవాటినన్నిటిని పొందియున్నారని తన పత్రిక చదువరులకు పేతురు హామీ యిచ్చాడు. పేతురును మరియు ఆయనవంటి వారి సందేశముద్వారా చిన్న ఆసియానందున్న క్రైస్తవులు క్రీస్తునందు సమస్త దీవెనలకు వారసులైయ్యారు.

అసలైన బోధకులకు చెవియొగ్గుట ద్వారా మరియు వారి సందేశమునకు లోబడుట ద్వారా పేతురు సంబోధించిన క్రైస్తవులు దేవునితో ఐకమత్యమైన ఆత్మీయ జీవితమునకు మరలా జన్మించిరి. పేతురు వారు స్వీకరించిన వాక్యము పాపమును ఎదురించుటకును మరియు పరిశుద్ధ మరియు విమోచించబడిన జీవితమును జీవించుటకు వనరులను అందించినది. యితర బోధకులు వారు దేవునికి సమీపముగా ఉండుటకు ఏదైనా అదనపు మార్గాలను యిచ్చారా లేక నైతిక విలువలను కొలుచుటకు నూతన ప్రమాణమును చూపించారా? అతనినుండి స్వీకరించిన ఆ సందేశము దేవునియొక్క సంపూర్ణ బయలుపాటు అని పేతురు తన పత్రిక చదువువారికి హామి ఇచ్చెను. వారు దేనిలోను కొదువగలవారు కారు.

పేతురు పత్రిక చదవువారు వాగ్దానమును స్వీకరించిన మరియు ఆ వాగ్దానాలకు వారసులైరి – పౌలు మాటలలో, "... దేవుడు యేసును లేపి, పితరులుకు చేసిన వాగ్దానమును మన పిల్లలకు నెరవేర్చియున్నాడని మేమును మీకు సువార్త ప్రకటించుచున్నాము" (అపొస్తలుల కార్యములు 13:32, 33). తాజా బోధకులు ఆగమనం చేసే సమయమునకు ముందే పేతురు శ్రోతలు క్రీస్తు యొక్క రక్తము ద్వారా పాపక్షమాపణలను అనుభవించియుండిరి. ప్రభువు యొక్క మహా దినమందు వారు రక్షించబడుదురు అనే గొప్ప విలువైన వాగ్దానమును స్వీకరించిరి. ఏ అబద్ధ బోధకుడు చేసిన వాగ్దానమైనా పేతురు పత్రిక చదువువారు ఇంతకముందే అనుభవించిన ఆ వాగ్దానముల గొప్పతనముతో సరిపడవు.

క్రైస్తవులు దేవునితో ఆత్మ సంబంధంగా ఐక్యపరచబడినవారు పౌలు, "కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవమును పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి" (రోమీయులకు 6:4) అని చెప్పెను. దేవుని కృప దైవ స్వభావములో పాలుపొందుటకు అనుమతించును; క్రీస్తు వాని పాపములను క్షమించెను గనుక క్రైస్తవుడు పవిత్రుడును మరియు పరిశుద్ధుడవుతాడు. దురాశను బట్టి లోకములో ఉన్న భ్రష్టత్వాన్ని వారు ఈ విధముగా తప్పించుకొందురు. కొద్ది కాలం క్రిందట ఈ దృశ్యములోనికి వచ్చినవారు క్రైస్తవునికి దైవస్వభావములో పాలుపుచ్చుకొన గలిగిన దానితో పోల్చగలిగే దేనినైనా అందించగలరా? నూతనమైన సువార్త సందేశము, క్రీస్తు రెండవ రాకడను గూర్చి నూతన బయల్పాటు లేక మునుపెన్నడు మనుష్యులు వినని లేఖనముల వ్యాఖ్యానము నా దగ్గర ఉంది అని చెప్పుకొనే ఉపదేశకుని క్రైస్తవుడు కనుగొన్నప్పుడు, అతడు తప్పక తన విచక్షణాధికారము ఉపయోగించాలి. అతడు తప్పక ఆగి యిలా అడగవలెను, "ఆదినుండి మేము విన్న సువార్త సందేశము లోపముగలదిగా నిరూపించబడెనా? దాని వాగ్దానములన్ని చాలినవికావా?" తరువాత వచనాలలో, దైవ స్వభావముతో క్రైస్తవులు పోషించుకొనినప్పుడు వారు దేవుని యొక్క సమస్త వాగ్దానములకు వారసులగుదురని, దైవ స్వభావమునకు మార్గము 1:5–7లో వివరించబడింది. ఈ పత్రికలో సుపరిచితమైన మరియు ఎక్కువ ఎత్తిచూపబడిన వాక్యభాగము యిది.

విశ్వాసమునునది క్రైస్తవ జీవితానికి ఆరంభ స్థానం, కానీ యాకోబు మాటలలో, "క్రియలు లేని విశ్వాసము మృతము" (యాకోబు 2:26). కాబట్టి, "మీ విశ్వాసమునందు సద్గుణమును [NIVలో, మంచితనము] … అమర్చుకొనుడి" అని పేతురు చెప్పాడు (1:5). క్రైస్తవులు వారి విశ్వసమునకు నైతిక నీతిని మరియు వ్యక్తిగత సజ్జనత్వమును అమర్చుకొనవలెను. సద్గుణమునకు మనము "జ్ఞానము" అనగా "దేవుని జ్ఞానమును" చేర్చుకొనవలెను. ఈ జ్ఞానము, 1 కొరింథీయులకు 2:7లో పౌలు ప్రస్తావించిన "దేవుని జ్ఞానము" దేవుని సత్యమును గూర్చిన జ్ఞానం, దేవుని మహిమకై ఉపయోగించెడి జ్ఞానం. జ్ఞానమునకు మనము "ఆశానిగ్రహమును" చేర్చుకొనవలెను (1:6). గ్రీకులోని ఈ పదము KJVలోని "ఆశానిగ్రహము" కంటె శ్రేష్ఠమైనది (ఆత్మ నియంత్రణ). అపొస్తులుడైన పౌలు ఆత్మ ఫలముల పట్టీలో ఆశానిగ్రమును చేర్చెను (గలతీయులకు 5:23). సొలొమోను సామెతలలో ఒకటి ఈ విధంగా చదువబడును, "ప్రాకారము లేక పాడైన పురము ఎంతో తన మనస్సును అణచుకొనలేని వాడును అంతే" (సామెతలు 25:28).

ఆశానిగ్రహమునకు మనము "సహనమును" చేర్చవలసినవారై యున్నాము (1:6). KJV "ఓర్పు" అను పదమును కలిగియుంది, ఇది తరచూ క్రియారహితముగా అంగీకరించు అను ఆలోచనను వ్యక్తపరచు పదము. ఈ గ్రీకు పదము యొక్క ఉద్దేశము లేదా ఆలోచన ఏమనగా అవాంతరమును ఎదుర్కొనుటలో నిలకడగా ఓర్పును కలిగియుండుట. సహనమునకు మనము "భక్తిని" చేర్చవలసిన వారైయున్నాము (1:6). భక్తి మన జీవితము దేవునితో పొందిక కలిగియున్నప్పుడు, మనము చేయునదంతయు దేవుని తృప్తిపరచుటకును మరియు మహిమపరచుటకు అయినప్పటికి మనము చేయునదంతయు దేవుని సంతోషపరచుటకు మరియు ఘనపరచుటకే.

భక్తికి మనము "సహోదర ప్రేమను" చేర్చవలసినవారమైయున్నాము (1:7). 1 పేతురు 1:22నందు అదే గ్రీకు పదము వాడబడింది, అదే విధంగా 1 పేతురు 3:8నందు ఉపయోగించబడింది. ఐహిక ప్రపంచములో శరీరమందున్న సహోదరుని మీద ఉన్న ప్రేమ. క్రొత్త నిబంధనలో దీని అర్థం, క్రీస్తునందు సహోదరుల మధ్య ప్రేమ.

సహోదర ప్రేమకు "దయను" (1:7) చేర్చవలెనని పేతురు చెప్పెను, పౌలువలె (1 కొరింథీయులకు 13:13), అతను సుగుణాల రాజును చివరివరకు రక్షించెను. ఈ మాట ఒక వాక్యములో కుదించలేనంత గంభీర పరిమాణం గలది.

## మీ పిలుపును మరియు ఏర్పాటును దృఢపరచుకొనుడి (1:8–15)

తన పత్రిక చదువువాడు అబద్ధ బోధకులను సమర్థవంతంగా ఎదురుకొనుటకు కావాలసిన జ్ఞానమందు ఎదుగుటకు సహాయం చేయుటలో పేతురు తన ఉద్దేశమునుండి తప్పిపోయినవాడు కాడు. "ఇవి మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండచేయును" (1:8) అని పేతురు చెప్పెను. క్రైస్తవుడు 1:5–7 పట్టికలోని సుగుణాలను తమ జీవితమునకు ధారాళముగా సమకూర్చుకోనప్పుడు, మరియు ఆ సుగుణాలను అభ్యసించినప్పుడు, క్రీస్తు జ్ఞానము స్వభావికంగా వచ్చు ఫలము. పేతురు అభ్యాస సిద్ధమైన జ్ఞానమును గూర్చి మాట్లాడుచున్నాడు, సిద్ధాంతపరమైన జ్ఞానము కాదు. రెండు ఒక్కటే కాదు. ఉదాహరణకు ఒకడు జిమ్నాస్టిక్స్ గురించి చదువవచ్చు, కానీ అతను తన జీవితమును ఎక్కువగా జిమ్నాసిటక్స్ అభ్యాసము చేయుటలో పెట్టినప్పుడు మాత్రమే అతడు జిమ్నాస్టిక్స్ గురించి *తెలుసుకొనును.*

ఆత్మీయ స్థితి కూడ అలాంటిదే. ఒకడు సహనమును గూర్చి చదివియుండవచ్చు. కానీ సహనమును మరియు దాని సామర్థ్యమును అతడు సహించినప్పుడు మాత్రమే *తెలుసుకొనగలడు.* అదేవిధంగా ఆశానిగ్రహమును అభ్యాసము చేసినప్పుడు మాత్రమే అతడు ఆశానిగ్రహమును తెలుసుకొనగలడు. సహనమును, ఆశానిగ్రహమును మరియు యితర క్రైస్తవ దయలను తెలుసుకొనుట క్రీస్తును తెలుసుకొనుట. చేయుట తెలుసుకొనుటను కలిగించును లేదా కనును. ఇట్టివి మనలో సమృద్ధిగా ఉన్నట్లయితే ప్రభువు యొక్క జ్ఞానములో ప్రభావవంతముగా మరియు ఫలభరితముగా ఉంటామని అపొస్తలులు హామీ యిచ్చారు. ఒకడు క్రీస్తును బహిరంగంగా ఒప్పుకొని అభ్యాస యోగ్యమైన విశదపరచబడిన క్రైస్తవ బోధలను తెలుసుకొనుటలో తప్పిపోయినట్లయితే అతడు గుడ్డివాడును మరియు వాడు తనపూర్వ పాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచి పోవును (అనగా అతనికి తెలియదు) (1:9).

దేవుడు తన సొత్తుగా ఉండుటకు మరియు ఆయన నామమును ధరించుటకు ప్రజలను పిలిచెను, ఏర్పరుచుకొనెను మరియు ఎన్నుకొనెను. ఈ భావన లోతుగా వ్యాపించియున్న పాత నిబంధన బోధ యొక్క అంతర్భాగము. దేవుడు ఎన్నిక చేసుకున్న ప్రజలకు మోషే ధర్మశాస్త్రాన్ని ఇచ్చిన తరువాత, ఒక వ్యక్తి తన జన్మను బట్టి ఎన్నిక చేయబడినవారి మధ్య లెక్కించబడెను. క్రీస్తు నూతన నిబంధనను ఏర్పరచునంతవరకు మనము విశ్వాసమును బట్టి ఏర్పరచబడిన వారిలో లెక్కించబడినాము. పేతురు తన పత్రిక చదువువారు జ్ఞానము

లోపం వలన ఏర్పరచబడిన వారిలో నుండి తప్పిపోవుదురేమోనని ఆందోళన చెందుతున్నాడు (1:10). “ఒకసారి రక్షించబడినవాడు ఎన్నటికిని తప్పిపోడు” అను బోధ లేఖనాలలో ఎక్కడనూ కనిపించదు. మన పిలుపును మరియు ఏర్పాటును నిశ్చియము చేసికొనినప్పుడు, మనము నమ్మకముగా జీవింతుము, యేసు క్రీస్తు యొక్క నిత్య రాజ్యములో ప్రవేశము మనకు సమృద్ధిగా అనుగ్రహింపబడును (1:10, 11). పేతురు తాను నూతనమైనదేది బోధించుట లేదని స్పష్టంచేసెను. ఆయన ఉద్దేశము కేవలము వారు ఇంతకు క్రితమే తెలుసుకొన్న నిజమైన వాటిని జ్ఞాపకం చేయుటయే (1:12). నూతనమైన బోధను నేర్చుకొనుటకంటె మనము విన్నవాటిని, పూర్వం తెలుసుకొన్నవాటినే జ్ఞాపకం చేసుకొనవలెను. అస్థిరులు మరియు పరిపూర్ణులు కానివారు, ఎక్కువగా, నూతనమైన వాటికొరకు వెతుకుతూ ఉంటారు. బైబిల్ మనలను సత్యమునందు దృఢముగా ప్రతిష్ఠించును. ప్రతి బోధను బయలుపరచబడినదానితో జాగ్రత్తగా పోల్చవలసినదైయున్నది.

సువార్తలలో గుర్తించగలిగిన పేతురు జీవితమును గూర్చిన సంఘటనలు 1 పేతురు, 2 పేతురులో సుచితవిషయాలేవీ లేవు. 2 పేతురు 1:14లో యేసు తనతో మాట్లాడిన వాటిని పేతురు ప్రస్తావించాడు:

> నీవు యౌవనుడవై యుండినప్పుడు నీ అంతట నీవే నడుము కట్టుకొని నీకిష్టమైన చోటికి వెళ్లుచుంటివి; నీవు ముసలివాడవైనప్పుడు నీ చేతులు నీవు చాచుదువు, వేరొకడు నీ నడుము కట్టి నీకిష్టము కాని చోటికి నిన్ను మోసికొని పోవునని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాని అతనితో చెప్పెను. అతడు ఎట్టి మరణమువలన దేవుని మహిమపరచునో దాని సూచించి ఆయన ఈ మాట చెప్పెను (యోహాను 21:18, 19).

ప్రభువు ప్రవచన నెరవేర్పుకు సమయం సమీపంగా ఉందని పేతురు గ్రహించాడు (1:14).

1:15లో గతించిన విషయమును గాక, అతని కొరకైన భవిష్యత్ సంకల్పమును పేతురు సూచించాడు. “నేను మృతిపొందిన తరువాత కూడ మీరు నిత్యము వీటిని జ్ఞాపకము చేసికొనునట్లు జాగ్రత్త చేతును” అని అతడు చెప్పెను. క్రీస్తు ఆయనకు తెలియజేసిన “సంగతులను” ఆయన మరణించిన తరువాత కూడ ఆయన పత్రిక చదువువారు జ్ఞాపకం చేసుకోవాలని కోరుకున్నాడు. బహుశ 1:15 క్రీస్తు జీవిత చరిత్రను ఆయన పత్రిక చదువారికి వదిలివెళ్లాలని ఆయన యొక్క ఉద్దేశము అయి ఉండుటను సూచించుచున్నది. మనము పేతురు సువార్తను కలిగియుండలేదు. కాని ప్రాచీన సంఘము యొక్క సాక్షము ఏమనగా పేతురు అధికారము మార్కు సువార్త వెనుక దాగియున్నదని. ఇది సాధ్యమైనది, ఎందుకనగా మార్కు సువార్తనందు మనము పేతురు వాగ్దానాల ఫలములు మరియు ఆయన పనులు చూడగలము.

## ప్రభువు రాకడ మరియు శక్తిని గూర్చిన జ్ఞాన విషయములో నమ్మకముగా ఉండుడి (1:16-21)

“ఏలయనగా చమత్కారముగా కల్పించిన కథలను అనుసరించి మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క శక్తిని ఆయన రాకడను మేము మీకు తెలుపలేదుగాని” అని 16వ వచనం చెప్పుచున్నది. పేతురు చేసిన ఉపదేశమునకు గల అధికారమునకును అబద్ధ

బోధకుల అధికారలేమికిని మధ్యగల వ్యత్యాసమును స్పష్టపరచెను. వారి ఉపదేశములు "చమత్కారముగా కల్పించిన కథలు." 1:1-21 వాక్యాలలో పేతురు అట్టి కల్పనా కథలకు బదులుగా అపొస్తలుల బోధను ఎందుకు ఎంచుకొనవలెనో, రెండు ముఖ్యమైన కారాణాలను అందించెను.

మొదటిది, పేతురు యొక్క ప్రత్యక్ష సాక్ష్యం. 1 పేతురు 5:1 మరియు 2 పేతురు 1:16లలో తనకు కలిగిన అధికారమునకు ఆధారముగా అపొస్తలుడు క్రీస్తు సాక్ష్యమును నివేదించాడు. 1 పేతురులో ఆయన ప్రత్యకమైన సంఘటనను సూచించలేదు కాని 2వ పేతురు (1:17, 18)లో ఆ విధంగా సూచించెను. తాను ఎంచుకొన్న సంఘటన, ఎటువంటి సందేశములేకుండా, ఈ క్రైస్తవులచేత వ్యక్తిగతముగా అభ్యాసము చేయించెను. ఆయన రూపాంతరము జరిగిన కొండపైన మోషే మరియు ఏలీయా ఆయనతో మాట్లాడుటకు వచ్చినప్పుడు పేతురు, యాకోబు, మరియు యోహానులు ప్రభువుతో కూడ ఉండిరి. యింకా చాలా విచిత్రమైనవి జరిగాయి. పైనుండి, మహా దివ్య మహిమనుండి ఒక స్వరం క్రీస్తును గూర్చి సాక్ష్యము పలికెను: "ఈయన నా ప్రియ కుమారుడు ఈయనయందు నేనానందించుచున్నాను." మత్తయి 17:1-5, మార్కు 9:2-7, మరియు లూకా 9:28-35 ఈ సంఘటనను నమోదు చేసాయి. ఈ వాక్య భాగాలన్నింటిలోను "ఈయన మాట వినుడి" అనే దేవుడు యిచ్చిన ఒక అధనపు ప్రతిపాదన ఉన్నది.

రెండవది, పేతురు సందేశము ప్రవక్తల సాక్ష్యము కలిగియున్నది. అబద్ధ బోధకులు ప్రత్యక్ష సాక్ష్యము నమోదును కానీ లేదా దేవుని యొక్క ప్రవక్తల యొక్క సహాయమును కానీ కలిగియుండలేదు. ప్రవక్తలు చెప్పిన దానిపై శ్రద్ధ చూపాలని పేతురు తన పత్రిక చదువు వారికి సలహా యిచ్చెను. 1:20లో KJV యొక్క తర్జుమా కొంత భ్రమపెట్టునదిగా యున్నది. అది ఈ విధంగా చెప్పెను, "ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని." ఒకడు తన సొంత వ్యాఖ్యానం చేయవద్దని పేతురు చెప్పుటలేదు కానీ, ఎవరైనా ఒకరు దానిని వివరించనిదే దేవుని వాక్యము మనకేమైయున్నదో లేదా యితరులకేమైయున్నదో ఎలా తెలుసుకొనగలము? ప్రవచనమనునది ఒకడు వ్యక్తిగతముగా తనకుతానే ప్రవర్తించునది కాదు, వ్యక్తిగతమైన ప్రయత్నం కాదు. అది దేవుడు తానే ప్రవక్తలను ప్రేరేపించెను. అందుచేతనే వారి సందేశము ముఖ్యమైనది మరియు అధికారముతో కూడినదై యుండును. NIV తర్జుమా 1:20 యొక్క ఉద్దేశాన్ని మరి స్పష్టంగా వ్యక్తపరుస్తుంది: "... లేఖనములో ఏ ప్రవచనమును ప్రవక్తిల సొంత వ్యాఖ్యానము వలన కలిగింది కాదు." లేఖనములలోని "ఏ ప్రవచనము సొంత వ్యాఖ్యానము వలన కలిగింది కాదు" అని NASB అంటుంది.

## ముగింపు

1వ అధ్యాయములో, పేతురు జ్ఞానమును నొక్కి చెప్పెను. తమ పత్రిక చదువువారి శ్రమలను గూర్చి అపొస్తలుడు చింతించుట లేదు. కాని క్రైస్తవులు యిటీవల పొందిన జీవమును సంఘములోనికి ప్రవేశించిన అబద్ధ బోధకులు వారి యొద్ద అపహరింతురని భయము కలిగియుంది. పేతురు వారు స్వతంత్రించుకొన్న గొప్ప మరియు విలువైన వాగ్దానములను జ్ఞాపకం చేసెను. క్రీస్తునందు ఫలభరితముచేయు క్రైస్తవ కృపలను ధరించుకొని క్రీస్తు జ్ఞానమునందు ఎదుగవలెనని పేతురు వారికి పిలుపునిచ్చెను.

అపొస్తలుత్వమును బట్టి పేతురుకు లభించిన అధికారమును ఈ క్రైస్తవులు అర్థం చేసుకొనుట చాలా ముఖ్యం. పేతురు సాక్షమునకు మరియు అబద్ధ బోధకులు ఆలస్యముగా రంగములోనికి ప్రవేశించిరి అనే వాస్తవానికి మధ్య తిరుగులేని వ్యత్యాసము ఉంది. పైగా పేతురు ఆయన సందేశమునకు సహకారముగా ప్రవక్తలను అర్థించెను.

పేతురు మాటలనుండి మనము నేర్చుకోవచ్చు. అబద్ధ బోధకులు మొదటి శతాబ్దానికి ప్రత్యేకం కాదు. ప్రతి తరము వాక్యమును పరిశీలించి మరియు బోధను పరిశోధించవలెను. నేటి సంఘము ప్రభువు తన వాక్యములో సమస్తము యిచ్చియున్నాడు అని తరుచూ జ్ఞాపకం చేసుకొనవలెను "తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును, భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నాడు" (1:3).